జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 21 ఫిబ్రవరి 2025 www.prajajyothinews.com పేజీలు :10



## కేటీఆర్ ని కలిసిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**నార్కట్ పల్లి, ఫిబ్రవరి19 (ప్రజా జ్యోతి):** తెలంగాణ భవన్లో నిర్వహించిన బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అధ్యక్షతన పార్టీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో భాగంగా బుధవారం నాడు టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు నీ మర్యాదపూర్వకంగా కలిసిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

# ఇసుక సరఫరా పై పూర్తి..
# నిఘా ఉండాలి



- ఎట్టి పరిస్థితులలో పరిమితికి మించి లోడును తీసుకు వెళ్ళరాదు
- అన్ని అంశాలకు రికార్డులు, రిజిస్టర్లు నిర్వహించాలి
- 24 గంటలు తనిఖీ చేసే విధంగా పోలీస్ అవుట్ పోస్టును ఏర్పాటు
- విధివిధానాల రూపకల్పన విషయమై నేడు సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశం

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: వంగమర్తి, ఇటుకల పహాడ్ ఇసుక రీచ్ లనుండి సరఫరా చేసే ఇసుక పై పూర్తి నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మైనింగ్, తదితర శాఖల అధికారులతో కలిసి శాలిగౌరారం మండలం, వంగమర్తి, ఇటుకల పహాడ్ ఇసుక రీచ్ ల వద్ద ఇసుక తవ్వే ప్రాంతాలను తనిఖీ చేశారు. కాగా వంగమర్తి, ఇటుకలపహాడ్ రీచ్ ల వద్ద ఇసుక తవ్వే ప్రాంతాలలో ఇదివరకే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమే కాకుండా, వే బ్రిడ్జి, ఇసుకను లోడ్ చేసే చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. అయితే రాత్రి సమయాల్లో కూడా

## లారీని ఢీకొన్న ఐచర్ వాహనం




## మల్లన్న కళ్యాణ మహోత్సవ పత్రికను
## ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



రామన్నపేట ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి రామన్నపేట మండలంలోని నిదానపల్లి గ్రామంలో వెలిసి ఉన్నటువంటి (చిన్న శ్రీశైలం ) శ్రీ స్వయంభు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక ను

## అన్నిదానాల కన్నా మహాదానం రక్తదానం



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** కోదాడ,ఫిబ్రవరి 19:అన్ని దానాల కన్నా గొప్పదనం రక్తదానం,రక్తదానం చేయండి మరి ఒకరికి ప్రాణదాతలుగా నిలబడండి అని ఎంబిఎం ట్రస్టు సభ్యులు అన్నారు. బుధవారం కోదాడ తిరుమల హాస్పిటల్ లో షేక్ పర్వీన్ కోమరబండ గ్రామం వారికి అత్యవసర ఆపరేషన్ నిమిత్తం ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం అని డాక్టర్ చెప్పడంతో తెలుసుకున్న ఎంబిఎం గ్రూప్ సభ్యులైన కోదాడ కొమరబండ కు చెందిన వినోద్ వారికి బ్లడ్ ఇచ్చి ప్రాణదాతగా నిలిచారు. ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు ఎంతోమందికి రక్తాన్ని అందించి ప్రాణదాతగా నిలుస్తున్నా మని తెలిపారు. రాబోయే రోజులలో ఈ ట్రస్టు ద్వారా ఎంతోమందికి రక్తం అందించడానికి సహకరిస్తున్న గ్రూపు సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. వినోద్ ఇప్పటివరకు ఎంబీఏం ట్రస్టు ద్వారా 05 సార్లు బ్లడ్ ఇవ్వడం జరిగిందని వారికి ఎంబిఎం ట్రస్టు సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటివరకు ఈ ట్రస్ట్ కు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ట్రస్టు తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబిఎం ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19,( ప్రజాజ్యోతి ):** రైతు సమస్యల పరిష్కారం కోసం మండల రైతంగం కోసం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక రైతు వేదిక నందు రైతు భరోసా ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి వీరవద్ సైదా నాయక్ తెలిపారు. రైతు సోదరులు రైతు భరోసా పథకంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే ఫిర్యాదు కేంద్రంలో దరఖాస్తు చేసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రమ్య, షఫీ,రమేష్ పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆఫార్ ఐడి నమోదు చేయాలి

### - జిల్లా సెక్టోరియల్ అధికారి వీరేంద్రకుమార్



**నాంపల్లి ,ఫిబ్రవరి,19(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని స్థానిక మండల వనరుల కేంద్రం నందు జిల్లా సెక్టోరియల్ అధికారి విరేంద్రకుమార్ ఆద్వర్యంలో మండల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అఫార్ ఐడి వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు. ఆన్లైన్లో ఎలాంటి సమస్యలున్న పై అధికారులను సంప్రదించాలని కోరారు. విద్యార్థుల ఆధార్ వివరాలు ఆన్లైన్లో జరగకపోతే విద్యార్దులు నష్టపోతారని మళ్ళీ అవకాశం ఉండదని అన్నారు. హెచ్ఎంలు ఆధార్ అఫార్ ఐడి ఆన్లైన్ పై పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మల్లికార్జునరావు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పి లు, ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

### వేసవిలో తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా

# ముందస్తు చర్యలు చేపట్టాలి...!

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
### - అధికారులతో సమీక్ష సమావేశం




**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19,( ప్రజాజ్యోతి ):** రానున్న వేసవిలో మిర్యాలగూడ మున్సిపాలిటీ గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికల సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం మిర్యాలగూడ ఎంపీడీవో కార్యాలయంలో తాగునీటి సరఫరా పై ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డివిజన్ వారిగాాగునీటిపద కాలు,వనరులు,బోర్లు, నల్ల కనెక్షన్లు, మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న తాగునీటి వివరాలు, మరమ్మతులు ,వేసవి కార్యాచరణ ప్రణాళిక తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ పట్టణ ప్రాంత వార్డులలో ఎలాంటి తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే తక్షణమే పరిష్కరించాలని ,వారి స్థాయిలో పరిష్కారం కానివి వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు. తాగునీటి సరఫరాకై పంపులకు వినియోగిస్తున్న విద్యుత్తు వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు తాగునీటి పరిస్థితిని సమీక్షించాలని,మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో లను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో డంపింగ్ యార్డ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ నెలకొన్న సమస్యలను ఆరా తీశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శర్మ, తహసిల్దార్ హరిబాబు,ఈఈ వెంకన్న, అసిస్టెంట్ ఇంజనీర్ మౌనిక తదితరులు ఉన్నారు.

## కళాకారుని.. చల్లా గోవర్ధనమ్మ మృతి. సంతాపం తెలిపిన వివిధ పార్టీ నాయకులు



**పెన్ పహాడ్ ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామానికి చెందిన కళాకారురాలు చల్లా గోవర్ధనమ్మ (55) మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. బుధవారం జరిగిన ఆమె అంత్యక్రియలో టి పి సి సి కార్యదర్శి. మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు. తెలంగాణ నాటక సమాజాల సమైక్య జిల్లా అధ్యక్షుడు గిలకత్తుల పుల్లయ్య గౌడ్. లు పాల్గొని ఆమె మృతదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి సంతాపం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ. గోవర్ధనమ్మ.. దమయంతి స్వయంవరం నాటకములో సుదంతి పాత్ర. పరిపూర్ణ విజయం. భవద్గీత చరిత్రలు బుర్రకథల ద్వారా చెప్పి ఉన్నత అధికారుల ప్రశంసలు ప్రజల మన్ననలు పొందారని వారు తెలిపారు. ఈమే అంతక్రియలో, జ్యోతి యువజన కళాకారుల మండలి జిల్లా అధ్యక్షుడు. బాసంపల్లి యాదగిరి. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న. నాటక సమాజాల జిల్లా కోశాధికారి ధనియాకుల వెంకటేశ్వర్లు.. మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు దొంగరి యుగంధర్. వివిధ పార్టీల నాయకులు. ధనియాకుల సత్యనారాయణ. గజ్జల ధర్మారెడ్డి బొల్లం లింగయ్య.. రామ్ రెడ్డి. కాంత రెడ్డి. ధనియాకుల శ్రీనివాస్. చల్లా సత్యనారాయణ రెడ్డి. మురళీకృష్ణారెడ్డి. హరికృష్ణారెడ్డి. చల్లా వెంకటమ్మ. నారాయణ లింగారెడ్డి. నారాయణ శ్రవణ్ కుమార్ రెడ్డి. పాల్గొన్నారు.

### ఆడపిల్లలు శారీరక, మానసిక ఆరోగ్యం కోసం

# మంచి పౌష్టికాహారం తీసుకోవాలి.....!

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
### - మిర్యాలగూడ లో 'బేటీ బచావో - భేటీ పడావో' కార్యక్రమం





**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19,( ప్రజాజ్యోతి ):** మారుతున్న ఆధునిక వ్యవహార శైలికి అనుగుణంగా ఆడపిల్లలు శారీరక, మానసిక ఆరోగ్యం కోసం మంచి పౌష్టికాహారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో– బేటి పడావో కార్యక్రమం లో భాగంగా కౌమార బాలికలకు ఉద్దేశించి 'రుతుస్రావం, వ్యక్తిగత శ్రద్ధ ' అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడవారి ఆరోగ్యానికి రుతుక్రమం అనేది చాలా ముఖ్యమని, ఆడవారు ఆరోగ్యంగా ఉంటేనే ఎదుగుదల సాధ్యమవుతుందని అన్నారు. ఆడవారూ తీసుకునే పౌష్టికాహారం, ఆరోగ్యం పైనే రుతుస్రావం, పునరుత్పత్తి ఆధారపడి ఉంటాయని, అందువల్ల దీనిని దృష్టిలో ఉంచుకుని మంచి పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. కౌమార బాలికలు జంక్ ఫుడ్, చిరుధాన్యాల వంటివి తినవద్దని చెప్పారు. ఆడవారు మగవారి కన్నా తక్కువ అనే ఆత్మనున్యత భావాన్ని వదిలేయాలని ,ఆడవారు దేనిలోనూ తక్కువ కాదని ఆమె అన్నారు



. ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా అందిస్తున్న పనులను సద్వినియోగం చేసుకొని మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారిని కృష్ణవేణి, సిడిపివోలు మమత , డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ గీతా వాణి, వేములపల్లి పి హెచ్సి డాక్టర్ సుచరిత, బి ఆర్ బి కోఆర్డినేటర్ హరిత, సఖి లీగల్ కౌన్సిలర్ గీత, అంగన్వాడీ టీచర్లు, గర్ల్స్ హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థిని లు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు .

# నెల 23న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ

**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నందున**

**పకడ్బందీగా పటిష్టమైన ఏర్పాట్లు**

**దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్**

**సంబంధిత అధికారులను ఆదేశించారు.**



**యాదాద్రిభువనగిరి, ఫిబ్రవరి 19, (ప్రజా జ్యోతి)** యాదగిరిగుట్ట దేవస్థాన కార్యాలయంలో ప్రిన్సిపాల్ సెక్రటరీ జిల్లా కలెక్టర్ హనుమంత రావు, అడిషనల్ డి సి పి లక్ష్మీ నారాయణ , ఆలయ ఈ. ఓ భాస్కరరావు, సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ మాట్లాడుతూ ఈ నెల 23 వ తేదీన నిర్వహించే స్వామివారి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరవుతున్న నేపథ్యంలో పూర్తి భద్రత కల్పించాలని పోలీస్ శాఖ అధికారులకు ఆదేశించారు. హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు. భోజన వసతి ఏర్పాట్ల ను అడిగి తెలుసుకున్నారు. ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు కేటాయించిన పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. వి ఐ పి, వివిఐపి లను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి రోజు వివిధ ప్రాంతాల నుండి దేవాలయానికి ఎక్కువ మంది భక్తులు వస్తారని, దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లను సక్రమంగా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భద్రత ఏర్పాట్లు, భక్తులకు అవసరమైన సౌకర్యాలను పర్యవేక్షిస్తూ, ప్రోటోకాల్ ప్రకారంగా అన్ని ఏర్పాట్లు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూసుకోవాలని, ఆలయం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, క్యూలైన్లను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఆలయ పరిసరాల పరిశుభ్రత, శానిటేషన్, తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు, ట్రాఫిక్ నిర్వహణ, భద్రతా, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సూచించారు. ఎమర్జెన్సీ సేవలను అందుబాటులో ఉంచాలని, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని , సి. పి. ఆర్ చేసే వైద్యులను కూడా అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు. సూదుర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ వారు అదనపు బస్సులు నడపడంతో పాటు, రోడ్లపై పార్కింగ్ చేయకుండా చూడాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. దైవ దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా , జనరేటర్ లను అందుబాటులో ఉంచుకోవాలని సంబంధిత అధికారులను కోరారు . 23వ తేదీన జరిగే మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈ ఓ శోభారాణి, భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీఓలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి , ఏ సి పి రమేష్, మండల తహసీల్దార్ లు , ఎంపీడీవో లు , మున్సిపల్ కమిషనర్లు , సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే
# కాంగ్రెస్ ను గద్దె దింపుతం

**రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగా నికి 30 శాతం నిధులు కేటాయించాలి**

**పెండింగ్ స్కాలర్షిప్ లు, ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లించాలి**

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు**




**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే కాంగ్రెస్ ను గద్దె దించుతామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ 45వ మహాసభలు నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎఫ్సీఐ కమ్యూనిటీ హాల్లో బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రం లో విద్యారంగం అవసరమయ్యే, సరిపొయ్యే నిధులు లేక విద్యారంగం లో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే విధంగా ఉందని మండిపడ్డారు. రాష్ట్రం లో గతా 8 నెలల నుండి మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల కలేదు. పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్ రీయంబర్స్ మెంట్ విడుదల చేయలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మధ్యహ్నం భోజనం బిల్లులు పెంచాలని, అద్దె భవనల్లో నడుస్తున్న గురుకులలకి స్వంత భవనలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం లో విద్య బోధన అందించాలని, యునివర్సిటీ లో అన్ని కోర్సులకి ప్రోఫేసర్ లను నియమించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 30శాతం నిధులు కేటాయిస్తే తప్ప ఈ విద్యారంగం లో నెలకొన్న సమస్యలు పరిష్కారము అయ్యే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. అనంతరంఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి. కిరణ్ మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలను ఎస్ఎఫ్ఐ చేస్తుందని పేర్కొన్నారు. పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల కోసం, మెస్ కాస్మోటిక్స్ చార్జీల పెంపు కోసం, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ఫీజులు నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహించామన్నారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలు, గురుకులాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్, ప్రభుత్వ హైస్కూల్లో ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేశామని పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ పోరాటల ఫలితంగానే మెస్, కాస్మోటిక్స్ చార్జీలు పెరిగాయన్నారు. దేశ సమైక్యత, సమగ్రతలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తోందనీ, విద్యార్థులను బోర్డు, ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు పదవ తరగతి టాలెంట్ టెస్ట్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోడల్ ఎంసెట్ పరీక్షలు అత్యున్నత ప్రమాణాలతో మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నామనీ, విద్యార్థులలో దేశభక్తి భావాలు పెంపొందించడానికి జాతీయ నాయకుల జయంతులు, వర్ధంతులు, సమాజం పట్ల అవగాహన కల్పించేందుకు పలు అంశాలపై సెమినార్లు, చర్చాగోష్టులు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. త్యాగాల గడ్డపై 45వ జిల్లా మహాసభలు చారిత్రాత్మకం. భవిష్యత్తులో జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి అనేక అంశాలపై సమగ్రంగా చర్చించి పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. మహాసభల జయప్రదంకై విద్యారంగ శ్రేయోభిలాషులు, మేధావులు, ఉపాధ్యాయులు, అభ్యుదయవాదులు, విద్యార్థులు తమ విలువైన సూచనలు, సలహాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, సలీం, సత్తయ్య, మల్లంమహేష్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, కుర్ర సైదా నాయక్, రమావత్, కుంచం కావ్య, లక్ష్మణ్, కోరె రమేష్, బుడిగ వేంకటేష్, ముస్కు రవిందర్ స్పందన, సిరి, జగన్ వీరన్న, సంపత్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎంఏ. సైఫ్, మారుపాక కిరణ్ జగదీష్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ నాయకులు రవి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు, భారీ శోభాయాత్ర





**మల్లేపల్లి , ఫిబ్రవరి 19, ( ప్రజాజ్యోతి ):** మరాఠా యోధుడు, హైందవ ధర్మ పరిరక్షణ కోసం పోరాటం చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని వేడుకలని మండల కేంద్రంలో మల్లేపల్లి శివాజీ యువ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విదేశీ ముష్కరుల బారిన పడకుండా హిందూ సామ్రాజ్యాన్ని ఏ విధంగా కాపాడాడు, తన సైనికులకు ఎటువంటి శిక్షణ ఇచ్చి పెద్ద పెద్ద గెరిల్లా యుద్ధాలు నడిపాడు, హిందూ సమాజాన్ని ఎలా సంఘటితం చేయాలి అనేవి శివాజీ చరిత్ర తెలుసుకొని స్ఫూర్తి పొందాలన్నారు. అనంతరం శివాజీ భారీ చిత్రపటంతో పట్టణ వీధుల్లో కోలాటలతో డ్యాన్సులు చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. ఈ ర్యాలీకి యువత అందరు హాజరు కావడంతో శివాజీ వారసులం అంటూ, దేశభక్తిని చాటే నినాదాలు చేస్తూ పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. మల్లేపల్లి పోలీస్ శాఖ వారు భారీ బందోబస్తు నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూశారు. ఈ కార్యక్రమంలో మల్లేపల్లి మండల యువత మల్లేపల్లి గ్రామస్తులు తదితర ప్రజలు పాల్గొన్ని ఈ కార్యక్రమాని విజయవంతం చేశారు.

## పాఠశాలకు సైన్సు చిత్రపటాలకు ఆర్థిక సహాయం



**పెన్ పహాడ్ ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** గ్రామ దాతల సహకారం హర్షనీయం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిండిగ నరసయ్య మరియు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మామిడి వెంకన్న అన్నారు. బుధవారం మండల పరిధిలోని యుపిఎస్ దోసపాడు పాఠశాలకు గ్రామానికి చెందిన కరణం రామానుజమ్మ నగేష్ వర్మ దంపతులు సూర్యాపేట హెడ్ కానిస్టేబుల్ తల్లి కరుణం నరసమ్మ జ్ఞాపకార్థం దోసపాడు పాఠశాలలో సైన్స్ బొమ్మలు మరియు సోషల్ బొమ్మలు వేయించటానికి 15వేల రూపాయల నగదును ప్రధానోపాధ్యాయులు పిండిగ నరసయ్య కు అందజేశ –రు.. ఈ కార్యక్రమంలో నరసమ్మ భర్త కరణం బక్కయ్య, మరియు మనమడు నీరజ్ వర్మ. సీనియర్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేరుగా విత్తే వరి సాగు యాజమాన్య పద్ధతులపై శిక్షణ




**పెన్ పహాడ్ ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** వరిలో డ్రం సీడర్ వెదజల్లే పద్ధతులతో (నేరుగా విత్తే వరి సాగు) అధిక దిగబడులు పొందవచ్చని కే. వి. కే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు డి నరేష్ ఎ . కిరణ్ తెలిపారు. బుధవారం నాడు పెన్ పహాడ్ మండలంలోని అనాజిపురం గ్రామపంచాయతీ ఆవరణలో ఐ. సి. ఎ. ఆర్ భారతీయ వరి పరిశోధన సంస్థ, రాజేంద్ర నగర్ ఆధ్వర్యం లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీ. ఎస్. ఆర్ ఫండ్ సహకారంతో నేరుగా విత్తే పద్ధతి వరి సాగు పై చేసే రైతులకు వరి లో డ్రం సీడర్ %డ% వెదజల్లే పద్ధతుల వరిలో డ్రోన్ ద్వారా కలుపు మందు పిచికారిపై శిక్షణ కల్పించారు. అదేవిధంగా చీడ పీడల సమస్య, నీటి యజమాన్య పద్ధతులు, కలుపు యాజమాన్య పద్ధతులును రైతులకు వివరించారు. నేరుగా వరి విత్తనం ద్వారా కూలీల సమస్యను అధికమించవచ్చును అని తెలిపారు. కార్యక్రమంలో కే . వి. కే– శాస్త్రవేత్తలు డి. నరేష్, %డ% ఎ. కిరణ్, డి. ఆదర్శ్ , మండల వ్యవసాయ అధికారి బి. అనిల్ కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారి మురళి వ్యవసాయ విద్యార్థినిలు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, రైతులు నాగిరెడ్డి, సైదులు చినబాబు, వేంగాల్ రెడ్డి, సంధ్య పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాల మహిళలకు చీరలు పంపిణీ



**పెన్ పహాడ్ ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలోని బాప్టిస్ట్ ప్రార్థనా మందిరంలో బుధవారం కీర్తిశేషులు మేకల గామయ్య – శారమ్మ. దంపతుల జ్ఞాపకార్థం వారి. మనవరాలు మనవడు. నకరికంటి సుజాత భార్గవ్ దంపతులచే 20 మంది నిరుపేద కుటుంబాల మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామ ప్రజలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ నాగేల్లి మల్సూర్. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆర్టికేశవులు. దొంగరి సైదులు. నన్నే పంగి నవీన్. గుగ్గిళ్ళ మట్టయ్య. కత్తి ఉపేందర్. మేకల సైదులు. మాతంగి బిక్షం. గుగ్గిళ్ళ శ్యాంసన్. నకరికంటి రమేష్. మాతంగి కలమ్మ. గుగ్గిళ్ళ పుష్ప. పాల్గొన్నారు.

## మహారాజ్ జయంతి ర్యాలీలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసిన మైనార్టీ సోదరులు



**మల్లేపల్లి,ఫిబ్రవరి 19, (ప్రజాజ్యోతి):** ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా ఈరోజు స్థానిక కొండమల్లేపల్లిలో తీసిన ర్యాలీకి కొండమల్లేపల్లి ముస్లిం మైనారిటీ యువకులు మజ్జిగ ప్యాకెట్ లను పంచడం జరిగింది మత సామరస్యానికి ప్రతీకగా ఇంకా ఇలాంటి కార్యక్రమాలు చేపడుతమని ముస్లిం మైనారిటీ యువకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యస్ డి హబీబ్,యం. డి . ఆసిఫ్, ఎండి. లతీఫ్, ఎస్ డి నదీమ్, సయ్యద్. ఇలియాస్ ,జానీ,అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

### దేశభక్తిని ధర్మభక్తిని బోధించి చత్రపతి శివాజీ

### శివాజీ మహారాజు లాంటి వారి చరిత్రని చదవాలని

### జాతీయఅధ్యక్షులు జల్లెల గోవర్ధన్ యాదవ్



**నల్లగొండ ,ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)** రాష్ట్రీయ శ్రీరాం సేన ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ పట్టణంలో శివాజీ నగర్ సెంటర్ లో గల శివాజీ విగ్రహం కు పూలమాలలు వేసి జయంతి కార్యక్రమం నిర్వహించడం జరుగింది. అదేవిధంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రీయ శ్రీరా%శీ%సేన వ్యవస్థాపక జాతీయఅధ్యక్షులు జల్లెల గోవర్ధన్ యాదవ్ పాల్గొన్ని మాట్లాడుతూ.. ఆనాడు మొగలాల నుండి దేశాన్ని ధర్మాన్ని కాపాడాలని మాతా జిజాబాయి తన పిన్నవయసులోనే ఎనిమిది సంవత్సరాల వయసులో ఒక సంకల్పంతో తన కుమారుడికి సామాన్యం రామాయణం మహాభారతం విద్యాసాలు వీరత్వాన్ని దేశభక్తిని ధర్మ భక్తిని బోధించి చత్రపతి శివాజీ మహారాజ్ ను తయారు చేయడం జరిగింది, కానీ ఈనాడు భారతదేశంలో ఉన్నటువంటి యువత పెడదారి పడుతున్నా సందర్భంలో శివాజీ మహారాజు లాంటి వారి చరిత్రని చదవాలని భారత రామాయణ భాగవతాలను చదివి ధర్మం పట్ల దేశం పట్ల తల్లిదండ్రుల పట్ల గౌరవించే విధంగా తయారు కావాలని దేశాన్ని ధర్మాన్ని కాపాడవలిసినా బాధ్యత యువతపై ఉందని జాతీయ భావాన్ని అలవరుచుకోవాలి కోరారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొత్త లింగస్వామి, యోగ శివ,స్వామి, గణేష్, ప్రశాంత్, నవీన్, రాజు, మరియు హిందూ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

### - విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి



**కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 19 ( ప్రజా జ్యోతి):** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బుధవారం కోదాడ పట్టణంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని చత్రపతి శివాజీ చిత్రపటాలతో పట్టణంలో నాగు బండి రామ్మూర్తి నగర్ నుంచి ఖమ్మం క్రాస్ రోడ్ వరకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని బస్టాండ్ వద్ద ఉన్న చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ శివాజీ ధైర్యం వీరోచిత పోరాటం త్యాగాన్ని భారత జాతి మరువదని ఆయన స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన బాటలో నడవాలిఅన్నారు . ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ పట్టణ అధ్యక్షులు బసవోజు విజయ్,రచ్చ సతీష్, గణేష్ యాద నవీన్,తడక మల్ల ఉదయ్, రౌతు కళ్యాణ్, శ్రీహరి,వంశీకృష్ణ, అశోక్, గణేష్,కాళీ,బిజెపి నాయకులు కనగాల నారాయణ, నూనె సులోచన, బొలిశెట్టి కృష్ణయ్య, అక్కిరాజు యశ్వంత్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



# ట్వినింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమం నిర్వహణ

### - పట్టణంలో పాఠశాలల మధ్య భాగస్వామ్యం, సమన్వయం ఉండాలి

### - కోదాడ మండల విద్యాధికారి ఎండి .సలీం షరీఫ్



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 19 ( ప్రజా జ్యోతి):** బుధవారం నాడు కోదాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థినీలు తెలంగాణ మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల(టి జి ఎం ఆర్ యస్ బాలికలు )కోదాడను ట్వినింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమంలో సందర్శించడం జరిగింది. కార్యక్రమంలో కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడినారు. పట్టణంలో ఉన్న పాఠశాలలో సందర్శన భాగస్వామ్యం సమన్వయం పునర్వ్యవస్థీకరణ వ్యూహంలో భాగంగా ట్వి న్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం తెలియజేశారు. ఆయా పాఠశాలల్లో విద్యా విధానం, తరగతి గదులు, బోధనా పద్ధతులు, విద్యాసామర్థ్యాలు, పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాలు, లైబ్రరీ , సైన్స్ ల్యాబ్, ఆట స్థలము, విద్యార్థుల ప్రవర్తన, క్రమశిక్షణ, విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, ప్రత్యేకతలను ప్రత్యక్షంగా సందర్శించి, విద్యార్థులు ఉపాధ్యాయులతో ఇంటరాక్షన్ ద్వారా తెలుసుకోవడం ఉపయోగకరమైన కార్యక్రమాన్ని స్పష్టంగా వివరించారు. పాఠశాలలో విద్యాపరమైన మెరుగైన పరిస్థితులను తెలుసుకొని తమ పాఠశాలలో ఆచరించడానికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణ ద్వారా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ కోసం మెరుగైన విధానాలు రూపకల్పనకు దారితీస్తుందని అభిప్రాయపడినారు. బాయ్స్ హై స్కూల్ విద్యార్థులు తెలంగాణ మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థుల క్రమశిక్షణ, ప్రవర్తన, లైబ్రరీ నిర్వహణ, సైన్స్ ప్రయోగశాలలు, భోజన వసతి గదులు పరిశుభ్రత, ఆంగ్ల భాష పట్ల విద్యార్థులకు ఉన్న అవగాహన తదితర విషయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం నిర్వహణలో టి జి ఎంఆర్ఎస్ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. మాధురి బాయ్స్ హై స్కూల్ ఉపాధ్యాయులు పద్మావతి, పద్మ, సరిత, బదుగుల సైదులు, బాలస్వామి, విద్యార్థినిలు పాల్గొన్నారు.




# మిర్చి క్వింటాకు 25 వేల రూపాయలు మద్దతు ధర కల్పించాలి




**చింతలపాలెం ఫిబ్రవరి 19:** మిర్చి క్వింటాకు 25 వేల రూపాయల మద్దతు ధర కల్పించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. చింతలపాలెం మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం మిర్చి రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, తహశీల్దార్ సురేందర్ రెడ్డి కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్చి రైతుల పరిస్థితి రాష్ట్రంలో ఆందోళనకారంగా ఉందని, మిర్చి రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు తమ పంటను భద్రపరచుకోవడం కోసం అధిక డబ్బులు వెచ్చించి ప్రైవేటు గిడ్డంగులను ఆశ్రయించాల్సి వస్తుందని, ప్రైవేట్ గిడ్డంగులు కిరాయి పెంచడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వాటిని తగ్గించాలని, ఎకరాకు 50 వేలు పెట్టుబడి పెట్టి పంట అమ్ముకునే దశలో ధర లేకపోవడంతో మిర్చి రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకముందు తెలంగాణ రైతు సంఘం నాయకులు శీతల గిడ్డంగులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కందుల సుందరమోలేశ్వర్ రెడ్డి, వట్టేపు సైదులు, జంగాల పుల్లయ్య, యద్రబోలు గోవిందరెడ్డి, షేక్ జానిమీయా, వెంకన్న, మక్బుల్, మంగయ్య, భాస్కర్ రెడ్డి, తామసులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# మల్లన్న కళ్యాణ మహోత్సవ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి** రామన్నపేట మండలంలోని నిదానపల్లి గ్రామంలో వెలిసి ఉన్నటువంటి (చిన్న శ్రీశైలం ) శ్రీ స్వయంభు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక ను బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నకిరేకల్ క్యాంపు కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు బేతోజి సత్యనారాయణ శాస్త్రి సిద్ధాంతి ఉత్సవ కమిటీ చైర్మన్ సల్ల భిక్షం యాదవ్,కమిటీ సభ్యులు కొనతం నాగభూషణం వల్లమల మల్లేశం, పోతగోని భాగ్యమ్మ, వర్కాల నరేష్, నారపాక రాజ్ కుమార్, సల్ల నరసింహ, వలిగొండ రామన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ గుత్తా నర్సింహారెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కొండ బుచ్చిబాబు గౌడ్, వర్కాల మొగులయ్య, కొండ నడిపి శేఖర్, దయ్యాల బిక్షమయ్య, నారపాక లక్ష్మణ్, బోడిగే రంగయ్య, కొండ నడిపి మల్లయ్య, చల్ల శ్రీశైలం, బొడ్డుపల్లి లింగస్వామి, కొండ సాయినాథ్, చల్ల నరసింహ, భాష మల్ల బాలరాజు, చల్ల వినయ్, బి వెంకటేశం చల్ల సైదులు, నారపాక బిక్షపతి,వెలకుర్తి బ్రహ్మచారి, కడారి మల్లేశం, వర్కల రవి,భాష మల్ల ఆంజనేయులు, సల్ల మల్లేశం, భీమన బోయిన మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

**నేరేడుచర్ల ఫిబ్రవరి19(ప్రజాజ్యోతి)** నేరేడుచర్ల ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో బుధవారం రోజు ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. శివాజీ మొగల్ ల సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి హిందూ సామ్రాజ్యాన్ని గెలిపించిన మరాఠ యోధుడని కొనియాడారు. ఛత్రపతి శివాజీ పోరాటం స్ఫూర్తిదాయకమని,యువత ప్రతి ఒక్కరూ శివాజీ జీవిత చరిత్రని స్ఫూర్తిగా తీసుకొని నేటి భారతదేశంలో హిందువులపై జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని కొనియాడారు. కార్యక్రమంలో దేవిరెడ్డి నాగిరెడ్డి,కాల్వ సైదులు,జింకల భాస్కర్,సరికొప్పుల నాగేశ్వరరావు, ఉప్పెల్లి ప్రవీణ్,కొణతం నాగిరెడ్డి,ఎడవెల్లి అరుణ్,అంబటి నాగేశ్వరరావు,కాలం నాగయ్య,రాజేష్ రెడ్డి,శంకర్ రెడ్డి,వీరబాబు,తాళ్లూరి రమేష్,కాంపెల్లి



నారాయణరెడ్డి,మోహన్ రెడ్డి,ఉరిముళ్ల రామ్మూర్తి,మెట్టు శ్రీను,శ్రీనివాసరెడ్డి,శేఖర్,నరి నాయక్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# సంత్ సేవాలాల్ జ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

**- ఎమ్మెల్యే మందుల సామేల్**
**- తుంగతుర్తిలో ఘనంగా సంతు సేవాలాల్ జయంతి వేడుకలు**



**తుంగతుర్తి, ఫిబ్రవరి 19, (ప్రజాజ్యోతి)** రీజనల్ అభివృద్ధి కోసం సంతు సేవాలాల్ మహారాజ్ ఎంతో కృషి చేశారని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సేవాలాల్ జ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో సంతు సేవాలాల్ జయంతి ఉత్సవంలో పాల్గొని ప్రసంగించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారం గా నిర్వహించడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. సేవాలాల్ మన పాటలు రచనల ద్వారా ప్రజలను జాగృతం చేయడానికి అనేక ప్రబోధాలను బోధించిన మహనీయుడని అన్నారు. ముఖ్యంగా బంజారాల ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశాడని తెలిపారు. ఆయన ఇతర కులాలకు ఆదర్శ మూర్తిగా నిలిచాడని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో గిజనుల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం సంతు సేవాలాల్ చూపిన మార్గం ఆదర్శనీయమని అన్నారు. ఆయన బోధించిన బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, నూతనకల్ సొసైటీ చైర్మన్ జయసుధ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, పట్టణ అధ్యక్షుడు రాంబాబు యాదవ్,జిల్లా నాయకులు దాసరి శ్రీను, కలకొట్ల మల్లేష్, మంగళపల్లి నాగరాజు, బంజారాల నియోజకవర్గ గౌరవాధ్యక్షులు ధరావత్ జమిలాల్, గుగులోతు కాల్ రామ్,సేవాలాల్ అధ్యక్షులు సోమ్లా నాయక్,ఉపాధ్యక్షులు గుగులోతు రాజారామ్,ప్రధాన కార్యదర్శి భానుతు శ్రీను,సహాయ కార్యదర్శి కృష్ణ నాయక్,నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట యస్ ఈ సర్కిల్ విద్యుత్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి)**:సూర్యాపేట పట్టణం జమ్మిగడ్డ యస్ ఈ విద్యుత్ సర్కిల్ కార్యాలయాన్ని బుధవారం ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో ప్రతిరోజు ఎంత విద్యుత్ వినియోగిస్తున్నారు,ఎంత లోడ్ వాడుతున్నారు అని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 33/11కే వి సబ్ స్టేషన్లు 97,132/33 కే వి సబ్ స్టేషన్లు 9,220/132 కే వి సబ్ స్టేషన్ 1,400/220 కే వి సబ్ స్టేషన్ 1 ల ద్వారా విద్యుత్ సరఫరా చేస్తున్నామని అధికారులు కలెక్టర్ కి వివరించారు. వచ్చే వేసవి దృష్ట్యా వ్యవసాయ రంగానికి,నిర్మాణ,గృహ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం జరగాకుండా సరఫరా చేసేందుకు ముందస్తు ప్రణాళికలు



రూపొందించాలని సూచించారు. తదుపరి సబ్ స్టేషన్ లోని పవర్ ట్రాన్స్ ఫార్మర్స్,లోడ్స్ పరిశీలించారు. ఈ కార్యక్రమం లో యస్ ఈ బి ఫ్రాంక్లిన్,డి ఈ టెక్నీకల్ దాలి నాయుడు,ఎ డి ఈ కమర్షియల్ పి అశోక్,అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# బ్యాంక్ నుంచి తెచ్చిన డబ్బు తస్కరింపు




**హాలియా:,ఫిబ్రవరి19(ప్రజా జ్యోతి)** బైక్ కవర్ లో పెట్టిన నగదును ఇద్దరు దొంగలు తస్కరించారు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా హాలియా మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ సతీష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెద్దవూర మండలం తెప్పలమడుగు గ్రామానికి చెందిన కొండల్ ఉదయం 11:30 గంటల సమయంలో,హాలియా పట్టణంలోని ఎస్ బి ఐ బ్రాంచికి వచ్చి రూ. 2లక్షలు డ్రా చేశాడు. బయటకు వచ్చిన అనంతరం ఆ నగదును తన బైక్ ముందు కవర్ లో పెట్టి, దేవరకొండ రోడ్ లోని వెంకటేశ్వర ఫెర్టిలైజర్ షాప్ కు వెళ్లాడు. తిరిగి వచ్చే సరికే గుర్తు తెలియని వ్యక్తులు,బైక్ కవర్ లో ఉన్న డబ్బును దొంగిలించారు. బాధితుడు వెంటనే హాలియా పోలస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. వారు వచ్చి సమీపంలో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజ్ ను పరిశీలించగా బ్లాక్ రెడ్ కలర్లు కలిగిన పల్సర్ బైక్ పై ఇద్దరు వ్యక్తులు వచ్చి,చోరీ చేసినట్లు గుర్తించి,కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# పెద్దగట్టు జాతరకు వెళుతూ నకిరేకల్ లో ఆగిన మంత్రి కోమటిరెడ్డి



**నకిరేకల్ ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)**సూర్యపేట జిల్లాలోని దురాజ్ పల్లి పెద్దగట్టు కు బుధవారం తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నకిరేకల్ పట్టణంలోని బైపాస్ వద్ద ఆగారు. ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి స్వాగతం పలికారు. పూలమాలతో శాలువాలతో సన్మానించారు. అనంతరం భారీ కాన్వాయ్ తో జాతరకు బయలుదేరారు. వీరి వెంట కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

# ఇరుముడితో శివ స్వాములు శ్రీశైలం యాత్ర



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)** పట్టణ కేంద్రంలోని బుగ్గ రామన్న స్వామి దేవాలయంలో గురుస్వామి పుడత కృష్ణ ఆధ్వర్యంలో 20 మంది శివ స్వాములు దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు పూజలు నిర్వహించి అనంతరం ఇరుముడిలు కట్టుకొని భక్తులకు మహ అన్నదానం నిర్వహించి శ్రీశైలం యాత్రకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ బత్కలింగస్వామి యాదవ్ మాజీ కౌన్సిలర్ భోగ భానుమతి విష్ణు ఆలయ చైర్మన్ కుడికాల బిక్షపతి శివ స్వాములు పగడాల రమేష్ చిక్క అశోక్ బత్కశంకర్ యాదవ్ కొంక లక్ష్మీనారాయణ కనతల రణధీర్ రెడ్డి కృష్ణవేణి మచ్చ బాల మల్లేష్ బొమ్మ రవి కేసారం మహేష్ మీసాల నరేష్ చింతల ప్రవీణ్ దేవరాయ రవి బిజిలి శివశంకర్ పూడత శివ తంగిళ్ళ మహేష్ పోతగల్ల లింగస్వామి పోతగల్ల మహేష్ వీరేశం మిరియాల దామోదర్ నవీన్ చింటూ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి సాయం



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)**మండలంలోని ఇంద్రియాల గ్రామంలో ఆశాపోగు నర్సింహ గతకొన్ని రోజులుగా కిడ్నీ సమస్యతో భాదపడుతూ బుధవారం రోజున మరణించారు. మృత దేహాన్ని సందర్శించి అలాగే కుటుంబ సభ్యులను పరామర్శించి మాజీ సర్పంచ్ బండి కృష్ణ 5000 దిరావత్ వెంకటేష్ నాయక్ 10,000 రూపాయలు ఆర్థిక సహాయము అందచేశారు. అలాగే మాజీ వార్డ్ మెంబెర్ దరావత్ రవినాయక్ గుగులోతు సంతోష్ నాయక్ దిరావత్ పరమేష్ నాయక్ యూత్ నాయకులు గుగులోతు మహిపాల్ నాయక్ దిరావత్ మహేందర్ నాయక్ దిరావత్ భూపాల్ నాయక్ గుగులోతు లక్ష్మణ్ నాయక్ ఇస్లావత్ అర్జున్ నాయక్ దరావత్ ప్రవీణ్ నాయక్ ఉన్నారు.

# విద్యార్థుల సంక్షేమమే ధ్యేయం

- ఎలాంటి సెలవులు లేకుండా నిరంతరం డ్యూటీకి అంకితం
- క్యారియర్ గైడెన్స్ మోటివేషన్ క్లాసెస్ నిర్వహించాలి
- వసతి గృహాలలో వర్కర్స్ సమస్య, భవనాల రిపేర్స్ ఇతర సమస్యల - టీఎన్జీవో అధ్యక్షులు నాగిళ్ల మురళి



**నల్గొండ ఫిబ్రవరి 19 ( ప్రజా జ్యోతి)** వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు బి. రణధీవే అధ్యక్షతన టీఎన్జీవో భవనంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నాగిళ్ల మురళి మాట్లాడుతూ.. వసతి గృహ సంక్షేమ అధికారులు విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఎలాంటి సెలవులు లేకుండా నిరంతరం డ్యూటీకి అంకితం అవుతున్నారని ఆయన అన్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఐక్యంగా కృషి చేస్తామన్నారు. టీఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. వసతి గృహ సంక్షేమ అధికారులు విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించడంతోపాటు క్యారియర్ గైడెన్స్ మోటివేషన్ క్లాసెస్ నిర్వహించాలని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ.. వసతి గృహాలలో వర్కర్స్ సమస్య, భవనాల రిపేర్స్, ఇతర సమస్యల పరిష్కారం కోసం ఉన్నతాధికారులతో మాట్లాడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి ఏ. సత్యనారాయణ, కోశాధికారి సైదా నాయక్,వసతి గృహ సంక్షేమ అధికారుల రాష్ట్ర సహాధ్యక్షులు లక్ష్మణ్, రాష్ట్ర ఈసీ మెంబర్ వెంకటేశ్వర్ల టీఎన్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షులు గామయ్య, రమ్య సుధా, అలీమ్, వసతి గృహ సంక్షేమ అధికారులు బాలకృష్ణ, లింగయ్య, యాదగిరి, జానీ మియా, సునీత, రామకృష్ణారెడ్డి, నుస్రత్ అలీ, విక్రమ నాయక్, శ్రీనివాస రెడ్డి, వీరాంజనేయులు, లక్ష్మయ్య, సోమేశ్వరి, వెంకట నరసమ్మ, సుమలత ,సునీత, లక్ష్మీ యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)** పట్టణ కేంద్రంలో శివాజీ మహారాజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీర శివాజీ మహారాజ్ జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో శివాజీ విగ్రహంకు పువ్వుల మాలలు వేసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం రోగులకు పండ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సహాయ కార్యదర్శి గొలనుకొండ ప్రభాకర్ ప్రచార కార్యదర్శి బేతి నిఖిల్ కార్యవర్గ సభ్యులు ఆడేపు అరవింద్ నేత రజినీకాంత్ వంగూరి సిద్ధు పొట్టబత్తిని సాయినాథ్ సీతా మణికంఠ గొట్టిముక్కల నరేందర్ సీత చక్రపాణి చిక్క కృష్ణ డబ్బికారి సాయిష్ గంజి బసవలింగం మేకల చొక్కా రెడ్డి మూటపురం రవి గంగాపురం శ్రావణ్ బడుగు శ్రీకాంత్ మల్లేష్ పాల్గొన్నారు.

## నాంపల్లిలో నేడు సేవాలాల్ జయంతి వేడుకలు

**నాంపల్లి, ఫిబ్రవరి,19(ప్రజా జ్యోతి)**:సంత్ శ్రీ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలను నాంపల్లి మండల కేంద్రంలోని శ్రీ శ్రీనివాస ఫంక్షన్ హాల్లో ఈ నేడు మునుగోడు నియోజకవర్గ బంజారా నాయకుల సమావేశంలో చండూర్ రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీమతి శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు నాంపల్లి తహశీల్దార్ గూగులోత్ దేవా సింగ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని తహశీల్దార్లు,సమస్త బంజరా కుటుంబ సభ్యులు పాల్గొని సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు.

## హిందూ వాహిని ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**నార్కట్ పల్లి ఫిబ్రవరి 19( ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలో హిందు వాహిని ఆధ్వర్యంలో బుధవారం శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా బస్టాండ్ ఆవరణలో జరిగాయి. తధానంతరం మునుగోడు చౌరస్తా నుండి అమ్మనబోలు రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని జిల్లా వైస్ ప్రెసిడెంట్ గండికోట రాజు, మేడ బోయిన శ్రీనివాస్ యాదవ్, కన్నబోయిన నరసింహ యాదవ్, మునుకుంట్ల గణేష్, పాల్వాయి భాస్కరరావు, నోముల రాజు, పుల్లంల మహేష్, వడ్డగోని రామలింగం, పాలకూరి రమేష్ , పుల్లెంల వెంకట్, పాముని గుండ్ల శివ, శి గ స్వామి, బుల్లెట్ రామలింగం పాల్గొన్నారు.

## లారీని ఢీకొన్న ఐచర్ వాహనం

- ఇద్దరు అక్కడికక్కడే మృతి
- పానగల్ బైపాస్ వద్ద ప్రమాదం





**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** నల్లగొండ పట్టణ సమీపంలోని పానగల్ బైపాస్ వద్ద బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. తమిళనాడు నుండి ఢిల్లీకి మందుల లోడుతో వెళ్తున్న %ఖూ77గూ ౧% 9602 ఐచర్ వాహనం పానగల్ ఫ్లైఓవర్ వద్ద కిందికి దిగే సమయంలో ముందుగా వెళుతున్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో ఐచర్ వాహనం అదుపుతప్పి లారీని వెనుక నుండి బలంగా ఢీ కొట్టింది. ప్రమాదంలో ఐచర్ వాహనం డ్రైవర్ అభిదేవ్ (40), క్లీనర్ రాజీవ్ (39) అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు ఇద్దరిదీ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం. ఘటనా స్థలాన్ని టూ టౌన్ సీఐ రాఘవరావు, ఎస్సై నాగరాజులు సందర్శించి అతి కష్టం మీద క్యాబిన్ లో ఇరుక్కుపోయిన మృతదేహాలను బయటకు తీయించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

# వేసవిలో నీటి ఎద్దడి రాకుండా పటిష్ట చర్యలు చేపట్టండి

- అధికారులు నిరంతరం క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి)**:సూర్యాపేట జిల్లాలోని వచ్చే మూడు మసాల్లో ఎక్కడకూడా నీటి ఎద్దడి సమస్యలు రాకుండా పక్కా ప్రణాళికతో నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఇమామ్ పేట లోని మిషన్ భగీరద నీటి శుద్ధి 95 ఎం ఎల్ డి కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు దిశానిర్దేశయం చేసారు. నీటి శుద్ధి కేంద్రం పరిధిలోని రెండు మున్సిపాలిటీలు సూర్యాపేట మరియు కోదాడ,అలాగే మండలాలు చిలుకూరుకింద (19)గ్రామాలు,కోదాడ కింద (24)గ్రామాలు,అనంతగిరి కింద (24) గ్రామాలు,మునగాల కింద (32) గ్రామాలు,నడిగూడెం కింద (17)గ్రామాలు, పెన్ పహాడ్ కింద (52) గ్రామాలు అదేవిదంగా సూర్యాపేట పరిధిలోని (15) గ్రామీణ ఆవాసాలు, 4 విలీన ఆవాసాలు లకు మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా వేసవిలో నిరంతరం జరగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మిషన్ భగీరథ ఈ ఈ అరుణాకర్ రెడ్డి గ్రిడ్, ఈ ఈ శ్రీనివాస్ రావు ఇంట్రా, డిపిఓ నారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మిషిన్ భగీరథ డి ఈ రాజేందర్ పాండు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారుల కార్యాలయాలలో ఫిర్యాదుల విభాగాలను ఏర్పాటు చేయాలి

- యూరియా సరఫరాను ఏఈఓ స్థాయిలో పర్యవేక్షించాలి
- సరఫరా విషయాలపై మల్టీ డిసిప్లినరీ బృందాల ఏర్పాటు
- గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి సమస్యలను సోమవారం లోపు పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నల్గొండ ప్రజాజ్యోతి ప్రతినిధి:** రైతు భరోసా ఫిర్యాదుల స్వీకరణకు జిల్లాలోని అన్ని మండల వ్యవసాయ అధికారుల కార్యాలయాలలో వెంటనే ఫిర్యాదుల విభాగాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె రైతు భరోసా పై జిల్లా, మండల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతు భరోసా సర్వే సందర్భంగా కొన్ని సబ్ డివిజనల్ సర్వే నంబర్లలో పాక్షికంగా వ్యవసాయ యోగ్యం కానీ భూమిని గుర్తించడం జరిగిందని, సుమారు 12 వేల ఎకరాలు మొదటి విడతలో గుర్తించడం జరిగిందని, ఈ వివరాలను శనివారం లోపు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆమె సూచించారు. రైతు భరోసా కి సంబంధించి ఫిర్యాదుల స్వీకరణ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని వ్యవసాయ అధికారుల కార్యాలయాలలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలన్నారు. శనివారం వాటన్నిటిని స్వీకరించి సోమవారం ప్రజావాణి లోపు పరిష్కరించాలని చెప్పారు. ప్రతి ఎంఏఓ కార్యాలయంలో ఒక టేబుల్ ఏర్పాటు చేసి ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని అన్నారు. యూరియా సరఫరా పై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా సరఫరాను ఏఈఓ స్థాయిలో పర్యవేక్షించాలని, యూరియా సరఫరా పై ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పరిశీలించాలని, వివరాలన్నింటిని ఏఈఓ వారిగా వాట్సప్ గ్రూప్లో పంపించాలని తెలిపారు. యూరియా సరఫరా విషయాలపై మల్టీ డిసిప్లినరీ బృందాలను ఏర్పాటు చేశామని, యూరియకు రైతుల ఇబ్బందులు పడకూడదని తెలిపారు. యూరియా సరఫరా పారదర్శకంగా ఉండాలని, సప్లై లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, ప్రతి మండల వ్యవసాయ అధికారి ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, తదితరులు ఈ టెలికాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## పుట్టాగూడెం కార్యదర్శి పై కలెక్టర్ కు ఫిర్యాదు

**రాజాపేట, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)** రాజపేట మండలం పుట్టగూడెం కార్యదర్శి అవినీతి కి పాల్పడుతున్నారని గ్రామస్తులు బుధవారం కలెక్టర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఇండ్ల కొలతలకు ఒక్కొక్కరి వద్ద పని నుంచి 10 నుంచి 12,000 రూపాయలు వసూలు చేశారని డిజిటల్ సర్వే అని చెప్పి మోసం చేశారని వివరించారు. పొడవు వెడల్పు కొలతలు వేయకుండా ప్రైవేటు సర్వేయర్ తో కొమ్మకు అయ్యారని తెలిపారు వెంటనే విచారణ చేపట్టి గ్రామస్తుల నుండి వసూలు చేసిన లక్ష 30 వేల రూపాయలు డబ్బులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో భూక్య పవన్ కళ్యాణ్, శ్రీకాంత్, తరుణ్, నాని, ప్రవీణ్, వినోద్, విజయ్ ఉన్నారు.



## పార్టీకి చేసిన సేవలకు దక్కిన పదవి... యడ్లపల్లి వెంకట నరసయ్య..



**అనంతగిరి పిబ్రవరి 19( ప్రజా జ్యోతి)** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా గొండ్రియల గ్రామానికి చెందిన యడ్లపల్లి వెంకట్ నర్సయ్య ఎన్నికైనట్లు తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు వెంకట నరసయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిజెపి రాష్ట్ర కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా వెంకట నరసయ్య మాట్లాడుతూ... పార్టీ అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తానన్నారు. పార్టీ బలోపేతానికి అన్ని వర్గాల ప్రజలు, పార్టీ శ్రేణులతో కలిసి వచ్చే విధంగా చూస్తానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, నాయకులు బొబ్బ భాగ్యరెడ్డి ,కనగాల వెంకట్రామయ్య, నూనె సులోచన, అక్కిరాజు యశ్వంత్ ,కనగాల నారాయణ, బొలిశెట్టి కృష్ణయ్య, అంజి యాదవ్, చింతకుంట్ల సతీష్, ఏలేటి వెంకటేశ్వర్ రెడ్డి, సిద్దయ్య, లింగయ్య , యడ్లపల్లి రామారావు, జల్లా నరసింహారావు కి అభినందన తెలిపారు.

## ఆమనగల్లు జాతరకు రావాలంటూ ఎమ్మెల్యేను ఆహ్వానించిన ఆలయ కమిటీ



**మిర్యాలగూడ,ఫిబ్రవరి 19, ( ప్రజాజ్యోతి ):** జిల్లాలో పెద్ద జాతరగా పేరుగాంచిన అమనగల్లు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయం జాతర మహోత్సవాలకు ముఖ్యఅతిథిగా రావాలంటే బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను కోరారు. వైభవంగా జరిగే జాతర మహోత్సవాలకు నల్లగొండ జిల్లాలోని మంత్రులను జాతరకు తీసుకురావాలని ఎమ్మెల్యేను ప్రజలు కోరారు. ఈ సంవత్సరం ఆమనగల్లు జాతర రెండు రాష్ట్రాలలో చెప్పుకునేలాగా జాతర ఉత్సవాలకు ఏర్పాట్లు చైర్మన్ పర్యవేక్షణలో ప్రణాళిక ప్రకారం జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి నా సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. జాతర మహోత్సవాలకు మంత్రులను తీసుకొస్తానని ఎమ్మెల్యే మాటిచ్చారు. చిన్న చిన్న మనస్పారుదలతో విడిపోయిన ఆమనగల్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఏకం చేసినదేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం దేవాలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ మహిమగల రామలింగేశ్వర స్వామి దేవాలయానికి వివిధ జిల్లాల నుండి భక్తులు వేల సంఖ్యలో పాల్గొంటారన్నారు. కోరికలు తీర్చే రామలింగేశ్వర స్వామిని దర్శనం చేసుకొని మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు, లక్ష్మీదేవిగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో ఘనంగా 395వ చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**రాజాపేట, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)** రాజపేట మండల కేంద్రం లో బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ 395వ, జయంతి సందర్భంగా రాజపేట చౌరస్తాలో విగ్రహానికి పూలమాలలతో జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర గోకుల రాజు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, ప్రముఖ న్యాయవాది పెంట రమేష్, అంకతి భాస్కర్, ఐరేని పరుశురాములు, సంఘం వేణు, ఆడేపు గణేష్, సిద్ధులు, ఉల్లి రమేష్, సోమసాని శేఖర్, దిడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.రాజపేట ఛత్రపతి శివాజీ చౌరస్తా వద్ద హిందూ సామ్రాట్ శ్రీశ్రీశ్రీ ఛత్రపతిక శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఘనంగా ఉత్సవాలు నిర్వహించగా కార్యక్రమంలో బిజేపి మండలపార్టీ అధ్యక్షుడు మేకల రమేష్, రాజపేట మండలసామాజికవేత్త నాయకులు గౌటె లక్ష్మణ్, బిజేపీ నాయకులు బూర్గు శేఖర్ రెడ్డి, దాచేపల్లి శ్రీనివాస్, అంకతి భాస్కర్, ఎర్రగోకుల వినోద్, మెందు భగవాన్ రెడ్డి, పారుపల్లి మాజీ సర్పంచి గౌర బక్కయ్య, మహ్మద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక సరఫరా పై పూర్తి నిఘా ఉండాలి

**ఎట్టి పరిస్థితులలో పరిమితికి మించి లోడును తీసుకు వెళ్ళరాదు**

**అన్ని అంశాలకు రికార్డులు, రిజిస్టర్లు నిర్వహించాలి**

**24 గంటలు తనిఖీ చేసే విధంగా పోలీస్ అవుట్ పోస్టును ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**విధివిధానాల రూపకల్పన విషయమై నేడు సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశం**



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** వంగమర్తి, ఇటుకల పహాడ్ ఇసుక రీచ్ లనుండి సరఫరా చేసే ఇసుక పై పూర్తి నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మైనింగ్,తదితర శాఖల అధికారులతో కలిసి శాలిగౌరారం మండలం, వంగమర్తి, ఇటుకల పహాడ్ ఇసుక రీచ్ ల వద్ద ఇసుక తవ్వే ప్రాంతాలను తనిఖీ చేశారు. కాగా వంగమర్తి, ఇటుకలపహాడ్ రీచ్ ల వద్ద ఇసుక తవ్వే ప్రాంతాలలో ఇదివరకే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమే కాకుండా, వే బ్రిడ్జి, ఇసుకను లోడ్ చేసే చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. అయితే రాత్రి సమయాల్లో కూడా స్పష్టంగా కనిపించే సామర్థ్యం కలిగిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు వంగమర్తి ఇసుక రీచ్ నుండి తీసిన ఇసుక పరిమాణం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కాగా ఈ సంవత్సరం వంగమర్తి ఇసుక రీచ్ నుండి లక్ష 16 వేల మెట్రిక్ టన్నుల ఇసుకను తీసినట్లు అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఇసుక అక్రమ రవాణా కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని, ఇసుక సరఫరాను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా పరిశీలిస్తూ ఉండాలని చెప్పారు. ఎట్టి పరిస్థితులలో పరిమితికి మించి లోడును తీసుకువెళ్లకూడదని, అన్ని అంశాలకు రికార్డులు, రిజిస్టర్లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఇటీవల ఎస్పీ ఆదేశాల మేరకు వంగమర్తి ఇసుక రీచ్ వద్ద 24 గంటలు తనిఖీ చేసే విధంగా పోలీస్ అవుట్ పోస్టును ఏర్పాటు చేయడం జరిగింది ఈ విషయాలన్నీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం చేస్తున్నది, లేనిది పరిశీలించే నిమిత్తం జిల్లా కలెక్టర్, ఎస్పీ, మైనింగ్ అధికారులు సందర్శించారు. కాగా జిల్లాలో వంగమర్తి తో పాటు, ఇంకా 24 ఇసుక రీచ్ లు ఉన్న విషయం తెలిసిందే. వీటి ద్వారా ప్రభుత్వ పనులకు ముఖ్యంగా ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, తదితర శాఖలకు ఎంత ఇసుక అవసరం ఉందో దానికి సంబంధించిన విధివిధానాల రూపకల్పన విషయమై గురువారం సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ వంగమర్తి ఇసుక రీచ్ నుండి ఇసుక అక్రమంగా రవాణా కాకుండా తీసుకుంటున్న చర్యలలో భాగంగా పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు, తదితర విషయాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. భూగర్భ జల వనరుల శాఖ సహాయ సంచాలకులు జాకబ్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న సిపిఐ నాయకులు, రైతులు

**రేణికుంట, బేగంపేట వాగు నుండి యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా**

**జెసిబి, ట్రాక్టర్లను అడ్డుకుని పోలీసు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు**



**రాజాపేట, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)** రాజపేట మండలం రేణిగుంట బేగంపేట వాగు నుండి అక్రమ ఇసుక రవాణా యదేచ్ఛగా కొనసాగుతోంది. అటు రెవెన్యూ ఇటు పోలీసు అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు సిపిఎం నాయకులు బుధవారం రోడ్డెక్కి తమ ఆందోళన తెలియజేశారు. నిత్యం 30కి పైగా ట్రాక్టర్ల అక్రమ ఇసుక రవాణా జరుగుతూ లక్షల గడిస్తున్నారని తెలిపారు. రెవెన్యూ పోలీసు అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. జెసిబి తో నీరు ప్రవహిస్తున్న వాగు నుండి ఇసుక రవాణా కొనసాగుతుండడంతో అధికారుల తీరు అర్థమవుతుందన్నారు. వాగు సమీప రైతులు అడ్డుకున్నప్పటికీ, హెచ్చరించినప్పటికీ దొంగతనంగా ఇసుక రవాణా చేస్తున్న వారి పెత్తనం పెరిగిపోయిందని అందుకు అధికారులే కారణం అన్నారు. ఇసుక రవాణా వల్ల అనేక ప్రమాదాలు, నష్టాలు జరుగుతాయని తెలిసినప్పటికీ చెప్పినప్పటికీ కొందరు నాయకులు ఇసుక మాఫియా లీడర్లుగా మారారని స్పష్టం చేశారు. ఈ విషయంపై తహసిల్దార్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం, పోచయ్య, హరినాధ్ తదితరులు చెప్పారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**అడ్డగూడూర్ ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)**
అడ్డగూడూరు మండలం చిన్న పడిశాల గ్రామంలో గల ఎంపీపీఎస్ పాఠశాలలో బుధవారం నాడు ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు, చిన్నారులు డిఈఓ, ఎంఈఓ, ఉపాధ్యాయులుగా పాఠశాల కమిటీ సభ్యులుగా వివిధ బాధ్యతాయుత పాత్రలను పోషించారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. ఉమాదేవి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనదని ఆ బాధ్యతను నేడు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు నిర్వర్తించడం విద్యార్థుల ఆత్మస్థైర్యానికి పెంపొందించడానికి దోహదపడుతుందని, నేటి బాలలే రేపటి పౌరులు, చిన్నారులు రేపటి తరానికి ఆదర్శంగా తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని ఉన్నత చదువులతో విద్యావంతులుగా ఉన్నత ఉద్యోగాలు పొందాలని ఆమె అన్నారు ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శ్రీలత పాఠశాల కమిటీ చైర్మన్ అల్లే కల్పన విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ జట్ల ఎంపిక

**హాలియా,ఫిబ్రవరి19(ప్రజా జ్యోతి)** . ఈనెల 20 నుండి 23వ తేదీ వరకు వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు నల్లగొండ జిల్లా సబ్ జూనియర్ బాల బాలికల జిల్లా జట్లను ఎంపిక చేసినట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రామినేని భూలోకరావు జి. కర్తయ్య లు ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ జూనియర్ బాలికల జిల్లా జట్టు... ఎండి. అప్షా (అలీ నగర్) వి. సాయి అభిజ్ఞ (తిరుమలగిరి )సంతోషి (నల్గొండ) మల్లేశ్వరి (చింతపల్లి) ఉద్దీపన దేవరకొండ) చందన పీకే (మల్లేపల్లి) అనుత్న(హాలియా) ఏ . వర్షిత (వెల్మ గూడెం) నిహారిక (పులిచర్ల)ఈ. అక్షయ (యాదగిరి పల్లి) కోచ్ పరమేష్ మేనేజర్,ఎస్ కే. ఆయేషా లు వ్యవహరించనున్నారు. జిల్లా సబ్ జూనియర్ బాలుర జట్టు.. టీ. కార్తీక్ (అనుముల) కార్తీక్ (కుర్మేడు )పవన్(హాలియా )నితిన్ (చెరుకుపల్లి) కార్తీక్ (అనుముల )బి. శివ (కుర్మేడు రవి (కుర్మేడు )శివ (బసిరెడ్డిపల్లి )మనోజ్ (నాగార్జున పేట )దేవరాజ్ (సోషల్ వెల్ఫేర్ స్కూల్ నాగార్జునసాగర్) పి. మణికంఠ (ఇబ్రహీం పేట )నిఖిల్ (చెరుకుపల్లి) కోచ్ కే. రాము మేనేజర్ ఏ. చంద్రశేఖర్ లు వ్యవహరించనున్నారు.

# చల్లూరులో రక్తదాన శిబిరం ఏర్పాటు



**రాజపేట, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)** రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో హిందూ బంధువుల ఆరాధ్య దైవం రాజాధి రాజుగా పిలువబడే ఛత్రపతి శివాజీ మహారాజు జయంతి సందర్భంగా బుధవారం చల్లూరు గ్రామం లో రక్తదాన శిబిరం నిర్వహించారు. శివాజీ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సభ్యులకు, రక్తదానం చేసిన యువకులకు, పెద్దలకు, శిబిరానికి సహకరించిన దాతలకు, రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన అభయ బ్లడ్ బ్యాంక్ వారికి, అందరికి ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు ధన్యవాదములు తెలిపారు.

# కెసిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిరుమర్తి మనోజ్



**నార్కట్ పల్లి, ఫిబ్రవరి19 (ప్రజా జ్యోతి):** తెలంగాణ మాజీ సీఎం బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావుని ఎర్రవెల్లి లోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో చిరుమర్తి లింగయ్య కుమారుడు,ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ కుమార్ కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా శాలువగాపి పుష్పగుచ్చాల్సి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవం వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**హాలియా,ఫిబ్రవరి19(ప్రజా జ్యోతి) :** అనుముల మండల పరిధిలోని పేరూరు గ్రామంలో కాకతీయుల కాలం నాటి 1500 సంవత్సరంల చరిత్ర గల శ్రీ స్వయంభూ సోమేశ్వర స్వామి శివాలయం మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవ వాల్ పోస్టర్ ను బుధవారం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి హాలియా క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకతీయుల కాలంలో నిర్మించిన పేరూరు శివాలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ఆలయ ప్రాశస్తం భక్తులకు చేరుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ రిక్కల కొండారెడ్డి,హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కాల్ సాని చంద్రశేఖర్,అనుముల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,గౌని రాజా రమేష్ యాదవ్,ఎడవల్లి రాంబాబు పాల్గొన్నారు.


# రిపోర్టర్ గౌస్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

## - టి.జే.యు జిల్లా అధ్యక్షులు ఎండి షానూర్ బాబా



**రామన్నపేట,ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి.** రామన్నపేట మండలానికి చెందిన ప్రజాపక్షం రిపోర్టర్ మొహమ్మద్ గౌస్ ఇటీవల గుండెపోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా వారి కుటుంబ సభ్యులును పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పిస్తూ 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్ట్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. వీరి వెంట సీనియర్ జర్నలిస్ట్ ఎటేల్లి శ్రీనివాస్, కుకుడాల మహేందర్ రెడ్డి, లవణం ఉపేందర్, బత్తుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీల నియామకం



**మునగాల ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి): -** మునగాల మండలంలోని గణపవరం, కొక్కిరేణి, తిమ్మారెడ్డి గూడెం, గ్రామాలలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులను, కార్యదర్శులను గ్రామంలో పార్టీ అధ్యక్షులు, పార్టీ బాధ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింద మండల అధ్యక్షులు తక్కెళ్ళ పాటీ సాయి తెలిపారు. గణపవరం యూత్ అధ్యక్షుడిగా మేడం దుర్గాప్రసాద్, కార్యదర్శిగా పచ్చిపాల నాగరాజు కొక్కిరేణి యూత్ అధ్యక్షుడిగా పిల్లి నరేష్ కార్యదర్శిగా కామల్ల పవన్ తిమ్మారెడ్డి గూడెం యూత్ అధ్యక్షుడిగా కోచర్ల భారత్ బాబు, కార్యదర్శిగా తిమ్మారెడ్డి మధుసూదన్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర యూత్ కమిటీ పిలుపుమేరకు స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి ఆదేశానుసారం, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి సూచనల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో యువజన కమిటీలను నియమించనున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్ష కార్యదర్శులకు, కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేఎస్ఐ ప్రజలలోకి తీసుకువెళ్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిలను గెలుచుకొని కోదాడ శాసనసభ్యురాలు నలమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి కి కానుకగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు అమరబోయిన మట్టయ్య, కాలే సామెల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోటు అశోక్, పిఎసిఎస్ డైరెక్టర్ పచ్చిపాల శ్రీను, బూసిపల్లి శ్రీనివాస్ రెడ్డి, సూరేపల్లి రమేష్ వజన నాయకులు షేక్ పాషా, మునగలేటి వీరబాబు, పచ్చిపాల నవీన్ పాల్గొన్నారు.

# భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభం

**హాలియా,ఫిబ్రవరి19(ప్రజా జ్యోతి) :** శ్రీ స్వయంభూ భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలలో భాగంగా బుధవారం బ్రహ్మశ్రీ నంది వెలుగు శ్రీ బాలాజీ గురుకుల్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం విగ్నేశ్వర పూజ, హనుమత్ వ్రతం,సాయంత్రం అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మేడేపల్లి మోహన్ రావు,ప్రముఖ వ్యాపారవేత్త చిట్టిప్రోలు యాదగిరి, పుర ప్రముఖులు కాకునూరి నారాయణ గౌడ్,మలిగిరెడ్డి లింగారెడ్డి,కుందూరు వెంకట్ రెడ్డి, చింతల చంద్రారెడ్డి,ఆలయ కమిటీ కార్యదర్శి సుధాకర్ రెడ్డి,కోశాధికారి రేపాల వెంకన్న, పేలపూడి బాలకృష్ణ,వీరమల్ల శ్రీనివాస్,గౌని రాజా యాదవ్,ఆంజనేయులు, కొమ్మనబోయిన చంద్రశేఖర్,వడ్డే సతీష్ రెడ్డి,పాండు నాయక్, భాస్కర్ రెడ్డి,వీరమల్ల కృష్ణయ్య, చీదల్ల లింగయ్య,సముద్రాల దామోదర్,మంచు కొండ శ్రీనివాస్, మిట్టపల్లి శ్రీనివాస్,నులక వెంకట్ రెడ్డి,రామకృష్ణ,పూజారులు రమణాచార్యులు, వెంకటాచార్యులు,భీష్మాచారి మనోజ్



పాండే తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



**నకిరేకల్ ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)** నకిరేకల్ పట్టణంలో వెంకట్రామ నర్సింగ్ హోమ్ డాక్టర్ రౌత్ వీరబ్రహ్మం, రౌత్ శిరీష ఆధ్వర్యంలో బుధవారం యశోద హాస్పిటల్ సౌజన్యంతో న ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దైద సుందరయ్య ఫౌండేషన్ చైర్మన్ దైద రవీందర్, గార్లపాటి రవీందర్ రెడ్డి, కొండ జానయ్య గౌడ్, దొడ్డయ్య గౌడ్, తుడిమిడి శీను, కొండ యాదగిరి, అశోక్ రెడ్డి, గౌస్, యాకుబు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా కు అంతరాయం

**నకిరేకల్ ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)** నకిరేకల్ పట్టణ కేంద్రంలో సబ్ స్టేషన్ లో కొత్తగా ఏర్పాటు చేసిన పవర్ ట్రాన్స్ఫార్మర్ కి లోడు సరి చేయని కారణంగా గురువారం ఉ. 8. 00 గంటల నుండి 11 గం. ల వరకు నకిరేకల్ పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేయుచున్నట్లు నకిరేకల్ ట్రాన్స్ కో ఏఈ సాయి గణేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని తెలిపారు.



# ఘనంగా శివాజీ చత్రపతి మహారాజ్ జయంతి

మామిళ్ల మడవ గ్రామంలో కొంపెల్లి గంగాధర్ ఆధ్వర్యంలో శివాజీ చత్రపతి మహారాజ్ జయంతి వేడుక బొడ్రాయి బజార్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు చత్రపతి శివాజీ మహారాజ్ కి జై అనిల్ భరత్ హరీష్ మహేష్ గాడిదల మహేష్ గుండగాని మహేష్ కోడి వంశీ తదితరులు పాల్గొన్నారు.



# నాల్గవ రోజు తగ్గని భక్తుల రద్దీ

- అంగరంగా వైభవంగా నెలవార ఘట్టం
- శివమెత్తిన శివశత్తులు
- దేవరపెట్టే కేసారం తరలింపు





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):** శ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి వారి ఐదు రోజుల జాతర లో భాగంగా నాల్గవ రోజైన బుధవారం నెలవారం చేశారు. మూడవ రోజు చంద్రపట్నం వేసి శ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి వారికి,మాణిచ్యమ్మ దేవి వారికి కళ్యాణం జరుపగా తదుపరి నాల్గవ రోజు నెలవార పట్నం మీద శ్రీ లింగమంతుల స్వామి,చౌడేశ్వరి అమ్మవారికి సంప్రదాయ పద్దతిలో మెంతేబోయిన వెంకన్న,మున్నా సందీప్ బోనం ఎత్తుకొన్ని చెల్లించారు. తదుపరి అమ్మవారికి నైవేద్యంను యాదవ పూజార్లు సమర్పించారు. స్వామివారికి నాలుగు రోజులుగా లక్షలాది మంది భక్తులు చెల్లించుకున్నారని వారికి దిష్టి తగలకుండా చౌడేశ్వరి అమ్మవారి ముందు జంతుపూజ చేయటంతో నెలవారీ ఘట్టం ముగిసింది. తదుపరి దేవరపెట్టెను దురాజ్ పల్లి నుండి శివ సత్తుల విన్యాసాలతో,బేరిల చప్పులత్తో,ఓలింగా నామస్మరణాలతో యాదవ పూజారులు కేసారంకు తరలించారు. ఈ కార్యక్రమం లో దేవాలయ కమిటీ చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్,యాదవ పూజార్లు,కుల పెద్దలు,దేవాలయ కమిటీ పాలకవర్గం,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శోభాయాత్ర



**పెన్ పహాడ్ ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):** ఛత్రపతి శివాజీ మహారాజ్ స్మారక సమితి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతిని పురస్కరించుకొని పెన్పహాడ్ మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో శోభాయాత్ర ఘనంగా నిర్వహించబడింది. ఈ యాత్ర ద్వారా శివాజీ మహారాజ్ వీరత్వ గాథలను ప్రజలకు విస్తృతంగా పరిచయం చేయడంతో పాటు, యువతలో దేశభక్తిని పెంపొందించాలనే సంకల్పంతో నిర్వహించబడింది. సాయంత్రం 6గంటలకు శ్రీరామ దేవాలయం నుండి ప్రారంభమైన ఈ శోభాయాత్ర గణేష్ చౌరస్తా అంబేద్కర్ గారి విగ్రహం,నుండి ఆశ్రమం వద్ద సాయంత్రం 8గంటలకు ముగిసింది. యాత్రలో పాల్గొన్నవారు క్రమశిక్షణతో, శాంతియుతంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. మన అమ్మ హాస్పిటల్ అధినేత డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ త్వరలోనే కుల మతాలకు అతీతంగా, ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ప్రతిష్టించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోయగ్గది శ్రీకాంత్, ఎగ్గడి రామకృష్ణ, జిల్లేపల్లి అజయ్, దాచేపల్లి సందీప్,నెమ్మనగోటి భారత్, అవిరేసి ప్రవీణ్, ఎల్లవుల శ్రీనివాస్ మేకపోతుల అజయ్ , గోకని వినయ్ పాల్గొన్నారు. డీఆర్ సుధీర్



కుమార్ మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ మహారాజ్ నిత్య స్మరణీయుడని, భారతదేశపు గొప్ప స్వాతంత్ర్య సమరయోధుల్లో ఒకరని, ఆయన జీవితం యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ పాలనలో సమర్థమైన పరిపాలన, సమానత్వం, ధార్మిక స్వేచ్ఛకు ప్రాధాన్యత లభించిందని, ఆయన హైందవ స్వరాజ్య స్థాపన లక్ష్యంగా పనిచేసారని తెలిపారు. శత్రువులను ధైర్యసాహసాలతో ఎదుర్కొని, ప్రజలకు న్యాయపరమైన పాలన అందించిన మహాప్రతిభవంతుడని కొనియాడారు.

## వ్యవసాయానికి సాగునీరు సరిపడా అందించాలి

- దాస్ తండా వద్ద ఎస్ ఆర్ ఎస్ పి డి బి యం - 71 ను పరిశీలన
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):** ఎస్ ఆర్ ఎస్ పి పరిధిలోని వ్యవసాయ భూములకు విడతల వారీగా సాగునీరు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం సూర్యాపేట మండలం దాస్ తండా వద్ద ఉన్న ఎస్ ఆర్ ఎస్ పి డి బి యమ్–71 ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిధిలో అధికారులు క్షేత్రస్థాయి లో పరిశీలించి ఎక్కడెక్కడ సాగునీరు అందక రైతులు ఇబ్బంది పడతారో ఆ ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలకు ప్రాధాన్యతనిస్తూ సాగు నీరు సరఫరా చేయాలని సూచించారు. మొదటి మూడురోజులు ఆత్మకూరు,సూర్యాపేట,చివ్వేంల మండలాలకు అలాగే తదుపరి మూడు రోజులు మోతే, పెన్ పహాడ్,నడిగూడెం,మునగాల మండలాల పరిధిలోని భూములకి సాగు నీరు అందించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. డి బి యమ్ –22 ద్వారా మోతే మండలానికి సాగు నీరు సరఫరా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో నీటిపారుదల సి ఈ రమేష్ బాబు,యస్ ఈ శివధర్మతేజ,ఈ ఈ శ్రీనివాసరావు,డి ఈ రమేష్,ఎ ఈ లు ఉదయ్, లింగయ్య,పాండు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తిమ్మడ పరీక్షల కోసం శాంపిల్స్ సేకరణ



**మునగాల ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి): –** మునగాల మండలబరాకత్ గూడెంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో నిశ్చయి శిబిర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో 60 మంది గ్రామస్థుల నుండి తిమ్మడ పరీక్షల కోసం శాంపిల్స్ సేకరించడం జరిగింది. వచ్చిన రోగులకు బిపి మరియు షుగర్ పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ రవీందర్, డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ రెండు వారాలకు మించి జ్వరము దగ్గు మరియు ఆకలి లేకపోవడం వంటి కారణాలు ఎవరికైనా ఉన్నట్లయితే ఇక్కడ ఉచితంగా పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరుగుతుంది మరియు వారికి ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా మందులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక ఎంపీడీవో మాట్లాడుతూ అందరూ పౌష్టికాహారం మంచిగా తీసుకుంటూ శుభ్రతను పాటిస్తూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మంచి జీవనశైలి ఏర్పరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఎస్టిఎల్ఎస్ పిడమర్తి సైదులు, ఎస్ టి ఎస్ సుభాషిని, ల్యాబ్ టెక్నీషియన్ సతీష్ ఏఎన్ఎంలు భానుమతి,మమత, సరిత గ్రామ కార్యదర్శి శ్వేత, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రవి,ఆశాకార్యకర్తలు లింగమ్మ, కే. రమణమ్మ, సైదమ్మ, లక్ష్మి పాల్గొన్నారు

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి





**నకిరేకల్ ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)** నకిరేకల్ పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ని బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జెండాను ఊపి ప్రారంభించారు. అనంతరం ఛత్రపతి శివాజీ విగ్రహానికి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హిందూ జన శక్తి రాష్ట్ర అద్యక్షుడు లలిత్ కుమార్, మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం..ఇద్దరు మృతి



**చౌటుప్పల్ ఫిబ్రవరి 19 ( ప్రజా జ్యోతి )** చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం బుధవారం చోటుచేసుకుంది. విజయవాడ నుంచి హైదరాబాద్ కు వెళ్తున్న కారు అదుపు తప్పి డివైడర్ ను డీకొట్టి విజయవాడ వైపు వెళ్తున్న మరొక కారును డీ కొట్టింది. ఈ ఘటన లో సాయికుమార్ గౌడ్, 5 నెలల విర్షన్ లు అక్కడికి అక్కడే మృతి చెందారు. క్షత గాత్రులను చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన్నట్లు సీఐ మన్మధ కుమార్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చెస్తామని, మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించమని చెప్పారు.

